www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

SCAN ME

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 8 | గురువారం | 12, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

- వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు
- అడ్లూరికి సంక్షేమం... శ్రీహరికి క్రీడలు, యువజనం

**హైదరాబాద్,జూన్11 (వార్త వేదిక సూర్య):** తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం రేవంత్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు.. అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు

మిగతా 2లో..

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం నిర్మాణం

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్




**హైదరాబాద్,జూన్11(వార్త వేదిక సూర్య):** క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్ రావు ఉన్నారు. విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18

మిగతా 2లో..

## తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి

కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..

- తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
- తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి





**న్యూఢిల్లీ,జూన్11(వార్త వేదిక సూర్య):** తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో

మిగతా 2లో..



## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

- ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి
- అధికార వర్గాల సమాచారం

**న్యూఢిల్లీ,జూన్11(వార్త వేదిక సూర్య):** దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగి పోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా

మిగతా 2లో..

- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- తెలంగాణ సాధించిన నేతగా.. సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
- చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేదు
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



## కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కరువును తరిమిన నేత

**హైదరాబాద్,జూన్11(వార్త వేదిక సూర్య):** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో

మిగతా 2లో..

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు



- ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

**ములుగు,జూన్11(వార్త వేదిక సూర్య):** గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా

మిగతా 2లో..





## మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

- రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి
- గాయని మంగ్లీపై కేసు నమోదు

**రంగారెడ్డి,జూన్11(వార్త వేదిక సూర్య):** సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబసభ్యులు,

మిగతా 2లో..




## ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

- దాదాపు 9 గంటల పాటు అధికారుల ప్రశ్నలు
- తెలియదు...జ్ఞాపకం లేదంటూ సమాధానం
- 14న మరోమారు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్,జూన్11(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగిసింది. ప్రభాకర్ రావును 9 గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. జూన్ 14న మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు ఆదేశించారు. నేడు సుదీర్ఘంగా ప్రభాకర్ రావుని

మిగతా 2లో..

## యూపిఐ లావాదేవీలపై సర్‌ఛార్జీ విధించం

- ఛార్జీలు విధిస్తున్నారంటూ మీడియా కథనాలు
- తోసిపుచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ,జూన్11(వార్త వేదిక సూర్య):** యూపీఐ లావాదేవీలపై ఎటువంటి ఛార్జీలు విధించబోమని కేంద్రం తెలిపింది. ఈ లావా దేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు ఆంగ్ల మీడియాలో కథ నాలు వచ్చాయి. దీనిపై కేంద్రం స్పందిం చింది. అవన్నీ ఊహాగానాలే అంటూ కొట్టి పారేసింది. అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయంటూ

మిగతా 2లో..




## ఉగ్రవాదులకు చోటు లేకుంటే.. లాడెన్ ఎలా ఉన్నాడు..?

- పాక్‌కు విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రశ్న

**బ్రస్సెల్స్,జూన్11(వార్త వేదిక సూర్య):** యూరోపియన్ యూనియన్ నేతలతో చర్చల కోసం విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బ్రస్సెల్స్‌లో ఉన్నారు. ఈ పర్యటనలో పాకిస్తాన్ తీరును మరోసారి ఆయన ఎండగట్టారు. కాశ్మీర్‌లో ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్ మధ్య ఘర్షణను ఉగ్రవాదంపై భారత్ తీసుకుంటున్న చర్యలుగా

మిగతా 2లో..



## పదవులకన్నా ప్రజలే ముఖ్యమన్న రాజగోపాల్

- రాజగోపాల్ రెడ్డి అభిమానుల ఆందోళన
- మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు



**నల్గొండ,జూన్11(వార్త వేదిక సూర్య):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. కావాలనే పదవి రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో చండూరులో ఇద్దరు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి

మిగతా 2లో..

## ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

## ఉగ్రవాదులకు చోటు లేకుంటే.. లాడెన్ ఎలా ఉన్నాడు..?

(మొదటి పేజీ తరువాయి)

చూడాలని, కేవలం ఇరు దేశాల మధ్య సరిహద్దు సమస్యగా చూడొద్దని వెస్ట్రన్ దేశాలకు పిలుపునిచ్చారు. యూరోపియన్ న్యూస్ వెబ్‌సైట్ యూరాక్టివ్‌తో మాట్లాడుతూ, యూరప్‌లో మారుతున్న భౌగోళిక రాజకీయాలు, భవిష్యత్తులో మెరుగైన ఈయూభారత్ సంబంధాలపై ఆయన మాట్లాడారు. రష్యాచైనా మధ్య పెరుగుతున్న సంబంధాల మధ్య, భారత్ ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరుగుతున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ కింద భారత్ తీసుకున్న చర్యలను రెండు అణ్వాయుధ దేశాల మధ్య సంఘర్షణగా వెస్ట్రన్ మీడియా చిత్రీకరించడాన్ని విమర్శించారు. ఒసామా బిన్ లాడెన్ పాకిస్తాన్ సైనిక పట్టణంఅబోటాబాద్‌లో ఎలా సురక్షితంగా ఉన్నాడు..? అని ప్రశ్నించారు. ఇది కేవలం భారత్ పాకిస్తాన్ సమస్య కాదని, ఉగ్రవాదం గురించి అని, ఉగ్రవాదం చివరకు మిమ్మల్ని కూడా వెంటాడుతుందని హెచ్చరించారు. ఉక్రెయిన్ యుద్ధంలో పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షలకు భారత్ ఎందుకు మద్దతు తెలపలేదని ప్రశ్నించిన నేపథ్యంలో.. భారత్ ఉక్రెయిన్, రష్యాలతో మంచి సంబంధాలు కలిగి ఉందని చెప్పారు. భారత్‌పై పాకిస్తాన్ దాడులు చేసిన సమయంలో వెస్ట్రన్ దేశాలు పాకిస్తాన్‌కి మద్దతు తెలిపిన విషయాన్ని జైశంకర్ గుర్తు చేశారు. స్వాతంత్య్రం అనంతరం పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్‌లోకి ఆక్రమణదారుల్ని పంపిన సమయంలో ఈ వెస్ట్రన్ దేశాలు పాకిస్తాన్‌కి మద్దతు తెలిపాయని అన్నారు.

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## పదవులకన్నా ప్రజలే ముఖ్యమన్న రాజగోపాల్

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే.. తాము వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకేస్తామంటూ వారు బెదిరించారు. దీంతో స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని.. వారిని కిందకు దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తనకు మంత్రి పదవి రాకపోవడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. కొత్తగా మంత్రి పదవులు పొందిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఈ రోజు నేను మంత్రిగా లేక పోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పని చేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నానన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను ఇటీవల పునర్వ్యవస్థీకరించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కొత్త వారికి ఆ కేబినెట్‌లో చోటు కల్పించారు. అయితే ఈ కేబినెట్‌లో తమకు చోటు దక్కుతోందంటూ పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ వారికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర నిరాశ చెందారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు.. సదరు ఆశావాహుల ఇళ్లకు వెళ్లి బుజ్జగించిన సంగతి తెలిసిందే. ఇక ఈ జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉన్నారు. ఆయన కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆయన్ని సైతం పార్టీ పెద్దలు బుజ్జగించినట్లు సమాచారం. అదీకాక రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణాల దృష్ట్యా వివిధ వర్గాల వారికి ఈ కేబినెట్‌లో చోటు కల్పించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందులోభాగంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురికి కేబినెట్‌లో చోటు కల్పించింది. ఇంకోవైపు రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉంది. వాటిని భవిష్యత్తులో భర్తీ చేసే అవకాశముందని పార్టీ వర్గాల్లో ఒక చర్చ అయితే నడుస్తోంది.

# తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి

(మొదటి పేజీ తరువాయి)

సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

(మొదటి పేజీ తరువాయి)

స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు.

బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు.

ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కరువును తరిమిన నేత

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని



ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

### కెసిఆర్ నిబద్ధ రాజకీయనేత: హరీష్ రావు

తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

## ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

(మొదటి పేజీ తరువాయి)

సిట్ ప్రశ్నించింది. చాలా ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానాలను దాటవేశారు. కొన్ని ప్రశ్నలకు అధికారికం, వ్యక్తిగతం అంటూ సమాధానాలు ఇచ్చారు. ఇంకొన్ని వాటికి అయితే తెలీదు, గుర్తులేదు అంటూ ప్రభాకర్ రావు సమాధానం ఇచ్చారు. కొంత సమాచారాన్ని ధ్రువీకరించలేను అంటూ సిట్ అధికారులతో చెప్పారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో జూన్ 14న ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులను కలిపి సిట్ విచారించనునట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రభాకర్ రావు నుంచి సిట్ స్వాధీనం చేసుకోలేదు. అయితే కొన్నింటికి రాత పూర్వకంగా సమాధానాలు తీసుకుంది. జూన్ 9న ప్రభాకర్ రావు సిట్ ముందు హాజరైన విషయం తెలిసిందే. సిట్ అధికారులు ఆయనను దాదాపు 8 గంటల పాటు విచారించారు. ఈ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ముందు ఉంచి ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు, అంతకు ముందు జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆయన వాడిన అధికారిక, అనధికారిక సెల్‌ఫోన్లను తమకు అప్పగించాలని సిట్ అధికారులు మొదటిరోజు ఆదేశించారు. సెల్‌ఫోన్లతో పాటు ల్యాప్‌టాప్, మ్యాక్ నోట్‌బుక్‌లను సైతం తీసుకురావాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా ఉన్నారు. కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయన తిరిగి రాకపోవడంతో పోలీసులు పాస్‌పోర్టు రద్దు చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో జూన్ 8న రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

## యూపిఐ లావాదేవీలపై సర్‌ఛార్జీ విధించం

(మొదటి పేజీ తరువాయి)

పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీంతో వీటికి సహకరించాలనే లక్ష్యంతో ఎండీఆర్ ఛార్జీలను విధించాలని కేంద్రం భావిస్తోందంటూ వార్తలు వచ్చాయి. వ్యాపారుల వార్షిక ఆదాయం ఆధారంగా కాకుండా, లావాదేవీ విలువ ఆధారంగా ఎండీఆర్ విధించేందుకు చర్చలు జరుగుతున్నాయని, యూపీఐ ద్వారా రూ.3,000కు పైబడిన లావాదేవీలపై ఈ ఛార్జీలు విధించే యోచనలో కేంద్రం ఉందనేది ఆ వార్తల సారాంశం. బ్యాంకులు, ఫిన్టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ వంటి వాటాదారులతో సంప్రదింపుల అనంతరం ఒకటి లేదా రెండు నెలల్లో యూపీఐ లావాదేవీలపై రుసుము విధించే విషయంపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదంటూ కేంద్రం ఖండించింది. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ వసూలు చేస్తారంటూ వచ్చిన వార్తలు పూర్తి ఊహాజనితమని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది.






# పిల్లల భవిష్యత్తు కోసం నడుం కట్టిన అంగన్వాడీ కేంద్రం

**- గద్దె కృష్ణ, వీడేం రమేష్**

మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 11(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్, శేర్లింగంపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి సెక్టార్‌లోని మార్కండేయ నగర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ రత్న సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక పెద్దలు గద్దె కృష్ణ, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడేం రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిల్లల ఆరోగ్యం, పోషణ, మరియు విద్య పరంగా అంగన్వాడీ కేంద్రాలు చేస్తున్న సేవలు ప్రశంసనీయ మైనవి. తల్లిదండ్రులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. అంగన్వాడీ బాట ద్వారా స్థానిక ప్రజల్లో పోషకాహారం, బాలల ఆరోగ్యం, మరియు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ, ఎ ఆన్ ఎం ప్రేమ దేవి, ఆశవర్కర్ రాధా, మంగ తదితరులు పాల్గొన్నారు.

# మని న్యూరో డయాబెటిక్ హాస్పిటల్ ప్రారంభం

**- మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము**

సంగారెడ్డి, జూన్ 11(వార్త వేదిక సూర్య): ఉచిత న్యూరో డయాబెటిక్ క్యాంపును వినియోగించుకోవాలని మనీ న్యూరో డయాబెటిక్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము అన్నారు. సంగారెడ్డి బైపాస్ ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా మనీ న్యూరో డయాబెటిక్ హాస్పిటల్ ను విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ మంజీరా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచిత న్యూరో డయాబెటిక్ క్యాంపు నిర్వహించారు. విద్యాపీఠం మహేశ్వర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ సాహితీ రాము ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ సేవలందిస్తున్నకు అభినందించారు.



# అంగన్వాడి కేంద్రాలో ఎగ్ బిర్యానీ

పెద్దశంకరంపేట, జూన్ 11(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు గర్భవతులకు బాలింతలకు ఎగ్ బిర్యానీ అందిస్తున్నామని పెద్ద శంకరంపేట పూసల గల్లి అంగన్వాడి కేంద్ర ఉపాధ్యాయుని సరళ తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని ప్రారంభిం చామని ఆమె పేర్కొన్నారు ఈ నెల 11 నుండి 17వ తేదీ వరకు రోజుకో కార్యక్రమంతో తమ ఆవాసుల లో ఉన్న చిన్నారులను గుర్తించి వారిని అంగన్వాడీ కేంద్రంలో చేర్చుకోవడంతో పాటు ఐదు సంవత్సరాల నేను పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తమ వంతు కృషి సర్కుతున్నామని ఆమె పేర్కొన్నారు ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి కృషి చేస్తూ ఎన్నో కార్యక్రమాలు చేయబడుతుందని ముఖ్యంగా పూర్వ ప్రాథమిక విద్య అభివృద్ధికి తమ శిశు సంక్షేమ శాఖ ఎంతో కృషి జరుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు 12 నుంచి 16 వరకు పోషణ వాటిక కిచెన్ గార్డెన్ లబ్ధిదారులకు పోషణ అభియాన్‌పై అవగాహన 17వ తేదీన చిన్నారులచే అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అవి పేర్కొన్నారు



# తెలంగాణ రాష్ట్రంలో రైతుల వండుగ

**- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొంవల్లి అనంతరెడ్డి**

మొయినాబాద్, జూన్ 11(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో ఏరువాక పౌర్ణమి అంటే రైతులు భూమి తల్లిని నమ్ముకొని పంటలు వేసే పౌర్ణమి అని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొంవల్లి అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏరువాక పౌర్ణమి వురస్కరించుకోని వలు గ్రామాల్లోని వ్యవసాయ వంటలలో రైతులను ఆయన సందర్శించి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్న ఏరువాక వండుగ అని అన్నారు. రైతులు శ్రమించి కష్టపడి పోలంలో వని చేసే వారిని ఏరువాక పౌర్ణమిగా గుర్తించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అయ్యప్ప సమితి మండల గురుస్వామి రాంచందర్, మండల విశ్వకర్మ సీనియర్ నాయకుడు వడ్ల రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం..

**బాల్యం పిల్లల హక్కు - పిల్లలపై పని భారం వద్దు**

**యం.అశోక్ వ్యవస్థాపకులు అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ**

చందానగర్, జూన్ 11(వార్త వేదిక సూర్య): బాల్యం పిల్లల హక్కుగా గుర్తించి ప్రతి ఒక్కరు బాల్యాన్ని బడిలో ఆట, పాటలతో ఆడుతూ పాడుతూ చదువును ఆస్వాదించేలా ప్రోత్సహిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పెద్దవారిపై ఉంది అని అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు.

యం అశోక్ అన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు తరగతి గదిలోనే దేశభవిష్యత్తు నిర్మాణం జరుగుగలదన్నారు. జూన్ 12 బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, ప్రతి ఒక్కరం కృషి చేస్తూ బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం అన్నారు. అందుకోసం తమ సంస్థ అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ముందుంది అని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి అవరోధంగా మారుతోందనీ తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను శ్రమలో వినియోగించడాన్ని భారత రాజ్యాంగం వివిధ చట్టాలు నిషేధిస్తున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది కొనసాగుతూనే ఉంది. ఈ విషయంలో అందరూ చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. పిల్లలు దేశ భవిష్యత్తు. వారి బాల్యాన్ని చదువు, ఆటలు, ఆరోగ్యం, అభివృద్ధి వంటి అంశాలతో నింపాల్సిన అవసరం ఉంది. కానీ పేదరికం, అవగాహన లోపం, నిరక్షరాస్యత వల్ల చిన్నారులు పని చేయాల్సిన పరిస్థితిలో పడుతున్నారు. ఇది వారి భవిష్యత్తును మాత్రమే కాకుండా, దేశ భవిష్యత్తుని కూడా హానికరంగా ప్రభావితం చేస్తుంది. ప్రభుత్వం బాల కార్మిక నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తోంది. అలాగే బాలల విద్య కోసం రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం, మధ్యాహ్న భోజన పథకం, బాలల సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి పౌరుడు తన బాధ్యతగా ఈ చట్టాల అమలుకు తోడ్పడాలి. ఈ సందర్భంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రులు కలిసి పిల్లలకు చదువుతో కూడిన మెరుగైన భవి ష్యత్తును కల్పించేందుకు కృషి చేయాలి.



బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో ప్రజల సహకారం అత్యంత అవసరం. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ బాల కార్మికులు కనిపించిన చోట వెంటనే చైల్డ్‌లైన్ నంబర్ 1098కి ఫిర్యాదు చేయండి. పిల్లలను చదువుపై ప్రోత్సహించండి.

వారి హక్కులను కాపాడటంలో ముందుండండి. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం – పిల్లల భవిష్యత్తుకు వెలుగు నిద్దాం.అని అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు యం అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నో అసమానతలను అధిగమిస్తూ దినదినం అభివృద్ధి పథంలో పయనిస్తున్న మనం దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు అదేవిధంగా నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు ఈ రెండింటిని ఎంతో జాగ్రత్తగా వృద్ధిలోకి తేగలిగితే దేశం ఎంతో సర్వతోముఖాభివృద్ధిని సాధించగలరని నిపుణుల అభిప్రాయం కావున నేడు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల కోసం వారి భవిష్యత్తు కోసం తప్పనిసరిగా కొంత సమయాన్ని కేటాయించి ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది గడిచిన కాలం తిరిగి రాదు బాల్యం సరేనా చదువు ఆట పాట తో సాగకపోతే భవిష్యత్తు దినదిన గండంగా గడపాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి చదువుతూ పోరాడు చదువుకోరాడు అని కొంచెం ఎదిగే వయసులో ఆలోచించి చదువుపై చదువుతూ పోరాడే స్థాయి వరకు పసిపిల్లలను బాలబాలికలను చదివించే బాధ్యత సమాజంలోని ప్రతి పౌరుడు పై ఉంది బాల్యం బాట తప్పితే వ్యసనాలకు బానిస అవుతుంది తద్వారా వారి జీవితమే అంధకారం అవుతుంది కావున సమాజం సభ్యంగా సర్వతో అభివృద్ధిగా ముందుకు సాగాలంటే బాల్యం నుండే పిల్లల చదువు పునాదిరాయిలా పటిష్టంగా ఉండాలి అందుకోసం ప్రభుత్వాలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మేధావులు స్వచ్ఛంద సంస్థలు ఒక మాటలో చెప్పాలంటే ప్రతి ఒక్కరూ ఈ విషయమై కృషి చేయాలని అన్నారు బాల్యం పిల్లల హక్కు పిల్లలపై పని భారం వద్దే వద్దు అని నినాదిస్తూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై కలసికట్టుగా అందరం కృషి చేద్దాం అభ్యుదయ్ ఎడ్యుకేషనల్ సొసైటీ. ఎమ్. అశోక్ అన్నారు.

# పద్మశాలిపురం, బాబుల్ రెడ్డి నగర్‌లో అంగన్‌వాడీ టీచర్ల చైతన్య ర్యాలీలు

మైలర్ దేవ్ పల్లి, జూన్ 11(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్ పరిధిలోని శేరిలింగంపల్లి ప్రాజెక్టు పరిధిలో బుధవారం "అమ్మ మాట... అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి, తల్లుల పాత్రను గుర్తించేందుకు, బాలల ఆరోగ్యం, విద్యపై దృష్టి పెట్టేందుకు ఐసీడీఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలిపురం అంగన్‌వాడీ కేంద్రం టీచర్ సునీత, పద్మశాలిపురం-1 టీచర్ కూడికల రాజేశ్వరి, పద్మశాలి పురం-2 టీచర్ టీ. వెంకటమ్మ, బాబుల్ రెడ్డి నగర్ సెంటర్-1 టీచర్ కనకవ్వ (లక్ష్మి), సెంటర్-2 టీచర్ అనితలు తమ కేంద్రాల్లో పిల్లలతో అనేక సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమన్వయంతో, పిల్లలు తల్లులచే ఆరోగ్య నినాదాలతో కూడిన ర్యాలీలు చేపట్టారు. పద్మశాలిపురం మరియు బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతాల్లో వీధివీధిగా ప్రభాత ర్యాలీ నిర్వహించి స్థానికులకు అంగన్‌వాడీ సేవలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సి డి పి ఒ కవిత, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ, శారదా మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల ప్రభావం పిల్లల ఆరోగ్యంపై, వారి భవిష్యత్తు విద్యపై ఎంతో ఉంటుంది. మాతృభాషలో మొదటి దశ విద్యను ఇవ్వడం, పోషకాహారం అందించడం ద్వారా సమగ్ర అభివృద్ధికి బీజాంశం వేయబడుతుంది. ఈ తరహా కార్యక్రమాలు తల్లుల్లో, స్థానిక మహిళల్లో, యువతలో చైతన్యం కలిగిస్తాయి. అంగన్‌వాడీలను శక్తివంతంగా ఉపయోగించుకోవడం సమాజ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా స్థానిక నాయకుడు బొల్ల వెంకటేష్ హాజరై మాట్లాడుతూ...అంగన్‌వాడీ కేంద్రాలు బాలల అభివృద్ధికి ఆధారశిలలు. అంగన్‌వాడీ టీచర్లు కేవలం ఉపాధ్యాయులు మాత్రమే కాదు, వారు సమాజ మార్గదర్శకులు కూడా. వారికి ప్రభుత్వం, ప్రజలు మరింత ప్రోత్సాహం ఇవ్వాలి అని అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అలంకరణలు, విద్యాప్రదర్శనలతో కూడిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తల్లుల భాగస్వామ్యం, పిల్లల ఉత్సాహం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ ఆయలు ఎ. లక్ష్మి, సి హెచ్ మంగదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





# మైలర్‌దేవ్‌పల్లిలోని బృందావన్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హామీ**

మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 11(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని లక్ష్మీగూడ, బృందావన్ కాలనీవాసులు డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేయడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి బుధవారం కాలనీలో పర్యటించారు. ఈ పర్యటనలో ఆయన హెచ్‌ఎండబ్ల్యూఎస్ & ఎస్‌బి అధికారులు, పార్టీ నాయకులు మరియు స్థానికులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... బృందావన్ కాలనీలో నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి సంబంధించిన అంచనాలు పూర్తయ్యాయని, సంబంధిత అధికారులతో ఇప్పటికే సంప్రదింపులు జరిపామని తెలిపారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని స్థానికులకు హామీ ఇచ్చారు. డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తైన వెంటనే నూతన సీసీ రోడ్ల నిర్మాణం కూడా చేపడతామని ఆయన స్పష్టం చేశారు. అలాగే, కార్పొరేటర్ కాలనీలో పర్యటిస్తూ వీధి దీపాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, బస్తీలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిహెచ్‌ఎంసి సిబ్బందిని మరియు అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశల వారీగా, త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్, అడికే శివ, రఘునాథ్, మన్మోహన్ రెడ్డి, తలారి చిన్న, సచిన్, ధనరాజ్, రజనీకాంత్, అరుణ్, మాలతి, నరసింహ, రవీందర్, శంకర్ రెడ్డి, రాజు శంకర్, జిహెచ్‌ఎంసి ఎ.ఇ. నరసింహమూర్తి, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ సూపర్వైజర్ ప్రసాద్, జిహెచ్‌ఎంసి సిబ్బంది, స్థానికులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.





# ప్రజలకు, అభివృద్ధే మా ధ్యేయం - ప్రతినిత్యం అభివృద్ధి దిశగా కొనసాగుతాం

**- జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

ఎల్ బి నగర్, జూన్ 11(వార్త వేదిక సూర్య): మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ పవనగిరి కాలనీ లో సి ఎస్ ఆర్, కాలనీ నుండి బి ఎం ఎస్ యాదవ్ కాలనీ వరకు సుమారు రూ:- 26.20 లక్షల వ్యయంతో నూతన సీ.సీ రోడ్డు పనులను వివిధ కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు సంవత్సర కాలం నుండి టెండర్ అయ్యాక పెండింగ్ లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా ప్రారంభించుకుంటున్నామని. అదేవిధంగా సి ఎస్ ఆర్ కాలనీ నుండి బి ఎం ఎస్ యాదవ్ కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, గాయత్రి నగర్ కాలనీ మరియు వీరన్న గుట్ట కాలనీకి సులభంగా వెళ్లే మార్గంగా ఉండే సి.సి రోడ్డును తొందరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలియజేసుకుంటూ, సరైన లెవెల్స్ ను సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును నిర్మించాలని గుత్తేందారులుకు తెలిపారు.



ఈ కార్యక్రమంలో సాయిల్ గౌడ్, హరినాథ్, హరిప్రసాద్, కృష్ణ గౌడ్, గుట్ట రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సంజీవరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహుడు, నరేష్, భాస్కర్ యాదవ్, నాయక్, యాదగిరి, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నాలుగో తరగతి స్టాండింగ్ కౌన్సిల్ విస్తృత సమావేశం

సంగారెడ్డి, జూన్ 11(వార్త వేదిక సూర్య): తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్ మరియు కార్యదర్శి నాగరాజు అద్వర్యంలో జవాబుదారీతనంతో నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా సంగారెడ్డి జిల్లా జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ) చైర్మన్ శ్రీ మొహమ్మద్ జావిద్ అలీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు దాస్య నాయక్ పాల్గొన్నారు.జేఏసీ చైర్మన్ జావిద్ అలీ మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగులు ప్రభుత్వ యంత్రాంగానికి స్థంభంలాంటివారని, వీరి కృషి లేకుండా ఎలాంటి పాలన ముందుకు సాగదని టీఎన్జీవో ఉద్యోగులు, నాలుగవ తరగతి ఉద్యోగులు ప్రభుత్వ విధానాలకు దగ్గరగా ఉండి ప్రజలకు సేవలందిస్తున్నామని అన్నారు. వీరి అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని అన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సంగారెడ్డిలో సంఘ కార్యాలయం నిర్మించుటకు తన వంతు కృషి చేస్తానని అయన తెలిపారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్ మాట్లాడుతూ, నాలుగో తరగతి ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై రాష్ట్ర స్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు, పదోన్నతులు, ఖాళీ పోస్టుల భర్తీ, నియామక ప్రక్రియలు, మరియు పెండింగ్ లో ఉన్న బిల్లుల క్లియరెన్స్ వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని ప్రభుత్వంతో చర్చలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వానికి నివేదికలు సమర్పిం చడం, మంత్రి స్థాయిలో సమావేశాలు నిర్వహించడం ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామన్నారు.ఈ సమావేశానికి విచ్చేసిన పలువురు నాలుగో తరగతి ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు వారు తమ స్థానిక స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో చర్చించి నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ఉద్యోగుల ఐక్యత, న్యాయపూర్వక హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తామని నేతలు భరోసా ఇచ్చారు.ఈ సమావేశం ఉద్యోగుల్లో నూతన ఆత్మవిశ్వాసం నింపిందని. అన్నారు. చివరగా సంఘ నాయకులు రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్ బిన్ హసన్, కోశాదికారి ధనరాజ్ ,టి.ఎన్.జి.ఓ కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్ వెంకటరెడ్డి , కోశాధికారి శ్రీనివాస్ తాలూకా అధ్యక్ష ,కార్యదర్శులు ప్రమోద్, వెంకటేష్, యాదవ్ రెడ్డి మరియు నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.





## పద్మశాలి కాలనీ చోరీకి దొంగ యత్నం

**మోత్కూరు, జూన్ 11(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి కాలనీలో మంగళవారం రాత్రి దొంగతనం ప్రయత్నం కలకలం రేపింది. మంగళవారం రాత్రి సమయం 10:30 గంటల సమయంలో ఆ కాలనీలో నివాసం ఉంటున్న పోచం అనసూయ ఇంట్లోకి ఓ వ్యక్తి చొరబడే విధంగా దొంగ ప్రయత్నించగా ఇంటి యజమానురాలు ,గట్టిగా అరవడంతో స్థానికులు అక్కడి చేరుకోవడంతో దొంగ పరారయ్యారు. దొంగను పట్టుకునే ప్రయత్నంలో ఆ కాలనీవాసులు ప్రయత్నం చేయగా దొంగ దొరకలేదని.. కొద్ది దూరంలో చెట్ల పొదల్లో టి.ఎస్. 05 - 00095 గల బైక్ నిలిపి ఉన్నట్లు తెలిపారు.

## సిద్ధి వినాయక ట్రాక్టర్ యూనియన్ కమిటీ ఎన్నిక

**మోత్కూరు, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలోశ్రీ సిద్ధి వినాయక ట్రాక్టర్ యూనియన్ అసోసియన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు తొంట రవి, ఉపాధ్యక్షుడుగా ఎర్రవెల్లి నరేష్, ప్రధాన కార్యదర్శిగా



ఏనూతల సంతోష్, కోశాధికారిగా ఎర్రవెల్లి నరేందర్ వీరితోపాటు మరో ముగ్గురుని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తొంట రవి బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

## జంపాల భారతమ్మ కుటుంబానికి చామల ఫౌండేషన్ ఆర్థిక సాయం

**మోటకొండూరు,జూన్ 11(వార్త వేదిక సూర్య):** ఇటీవల మోటకొండూరు మండల కేంద్రంలోని మాటూరు గ్రామానికి చెందిన జంపాల భారతమ్మ



అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదినకర్మ రోజు తన కుమారుడైన జంపాల చందుకి చామల ఫౌండేషన్ ద్వారా చామల భానుచందర్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్రె ప్రవీణ్ గోగికర్ సంపత్ , శ్యామ్, బైరపాక మున్న, ఎరుకల విగ్నేష్, ,మంతపురి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**గట్టుప్పల, జూన్ 11(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులతో కలిసి అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి బుధవారం దుబ్బాక యాదమ్మ లబ్ధిదారుని ఇంటికి అధికారులు మార్కింగ్ వేసి ముగ్గు పోసి నిర్మాణ పనులు ప్రారంభించారు. 5 లక్షల



తో నిర్మిస్తున్న ఇండ్లు మంజూరైనా లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణ విధానం ఎలా చేపట్టాలని అధికారులు అవగాహన కల్పించారు. ఇంటి నిర్మాణనికి విడతల వారిగా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వరుణ్, పంచాయతీ కార్యదర్శి ఎండి షఫి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త సేకరణపై అవగాహన ర్యాలీ

**మోత్కూరు, జూన్ 11(వార్త వేదిక సూర్య):** మున్సిపాలిటీ లలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికా కార్యక్రమంలో మోత్కూరు పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డులో తడి, పొడి చెత్త వేరు చేసి సేకరించుటకు బుధవారం నాడు మెప్మా ఆధ్వర్యంలో పుర పాలిక సిబ్బందికి, పట్టణ ప్రజలకు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు తడి ,పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించి పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, సోల్డ్ వేస్ట్ మెనీజిమెంట్ స్పెషలిస్ట్ సత్యనారాయణ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్ , సానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, ఆర్.పి.లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.






## క్రీడల వల్ల మంచి ఆరోగ్యంతో పాటు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు**

**భువనగిరి, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
క్రీడల్లో శిక్షణ పొందిన వారికి మంచి ఆరోగ్యం తో పాటు ప్రభుత్వం అందించే ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ అవకాశాలు ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు అన్నారు. బుధవారం భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర యువజన మరియు క్రీడల శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో ఖో -ఖో , వాలి బాల్, కబడ్డీ , రన్నింగ్ తదితర క్రీడలపై 8 నుండి 14 సంవత్సరాల వయస్సు గల సుమారు 110 మంది బాలబాలికలకు 41 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇచ్చారు.
ఈ క్యాంపులో శిక్షణ పొందిన విద్యార్థులకు మరియు క్రీడాకారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రూరల్ ఎస్సై ఎం. అనిల్ కుమార్, వేసవి శిక్షణా శిబిరం ఇంచార్జ్ పిట్టల అంజయ్య, గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఏదునూరి మల్లేశం, యాదాద్రి భువనగిరి జిల్లా ఖో-ఖో ఆర్గనైజర్ సెక్రటరీ పల్లె రమేష్ రెడ్డి , బోల్లేపల్లి అశోక్, బాతుక అశోక్, పిట్టల శ్రీశైలం, సందీప్, సాయినాథ్, భార్గవి, వర్షిత, సోహెల్, మరియు గ్రామ యువతీయువకులు పాల్గొన్నారు.

## సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసిన లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వార్త వేదిక సూర్య):**
జిల్లాలోని వలిగొండ మండలం, టేకులసోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ కేంద్రం నందు (ఎల్ ఎస్ యు





ఎం) లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. కేంద్రంలో వారి అడ్మిషన్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు. అక్కడ ఉండే మానసిక వికలాంగులకి కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, మౌలిక సదుపాయాల పై ఇంఛార్జి తో చర్చించి, బోజన నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇంఛార్జిలు గోపతి మీనాక్షి, కనుమతరెడ్డి జ్యోతి ఉన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చేసుకోవాలి

**అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్**

**మోత్కూరు, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
తుంగతుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో దూసుకుపోతున్న స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్




పై చట్టపరమైన చర్య తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు చేడే చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఈ మేరకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మోత్కూరులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యే అయ్యినటువంటి సామేల్ చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేక కొంతమంది ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి విష రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ సహకారంతో గెలిచిన విషయాన్ని మల్లన్న మర్చి పోవద్దని హెచ్చరించారు. మల్లన్న బ్లాక్మెయిల్ రాయ ఖీలు నమ్ముకుని ఇలా అసత్య ప్రచారాలకు తెగబడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో వేల కోట్ల కుంభకోణాలు చేసిన వారిపై ఎవరు స్పందిచని రీతిలో ఉన్నారని. నిస్వార్థంగా ప్రజల సేవ చేస్తున్న సామేల్ పై ఆరోపణలు చేయడం తగదన్నారు. సామేల్పై ఆధారాలు ఉంటే దమ్ముంటే మోత్కూరు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరూపించాలని సవాల్ విసిరారు. ఇకనుంచైనా మల్లన్న చౌక బరువు విమర్శలు మానుకోవాలని, లేనియెడల దళిత సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కూరెళ్ళ శ్రీరాములు, మెంట నగేష్, రేఖల శ్రీను, జిట్ట లక్ష్మయ్య, చెడే రవీందర్, చిప్పలపల్లి అంజయ్య, సిపిఐ నేత పులకరపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తా - అంబటి సోమయ్య



**మోత్కూరు, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని ఆలయ కమిటీ నూతన అధ్యక్షులు అంబటి సోమయ్య గౌడ్ అన్నారు. బుధవారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యక్షుడిగా దండ బోయిన వెంకన్న , తొంట అబ్బులు, ప్రధాన కార్యదర్శిగా బొడిగె శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా నోముల రమేష్ నేత, తొంట యాదగిరి, కోశాధికారిగా పొన్నగాని యాదగిరి, గౌరవ సలహాదారులుగా లెంకలసుజాత, ఎర్రవెల్లి మల్లమ్మ శ్యాంశెట్టి రమేష్, కొండ సొంమల్లు, గొడిశాల వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా బీంరెడ్డి మోహన్ రెడ్డి, దోర్నం, సతీష్, ఎర్రవెల్లి పరుశరాములు, ఎర్రవెల్లి నవీన్, దండ బోయిన నాగరాజు, శివరాత్రి వెంకటేష్, బుంగ నవీన్, తాటిపాముల బ్రహ్మచారి, కాసగాని ఆంజనేయులు ఎన్నికైనట్లు సోమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దండ బోయినశ్రీను, అంబటి విజయ్ కుమార్, కస్తూరి వీరస్వామి, చెరుకు నర్సయ్య, దొంతరబోయిన యాదగిరి తొంట తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్. పద్మ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పోచంపల్లి 1 ,2, అంగన్వాడీ కేంద్రాల్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా అంగన్వాడీలో పిల్లలకు నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందని , అన్నారు. ప్రైవేట్ బడి వద్దు అంగన్వాడి ముద్దు అని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో మూడు సంవత్సరాలు నిండిన ఆరుగురు పిల్లలను అంగ న్వాడీలో చేర్చుకున్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. కొత్తగా మెనూ ఎగ్ బిర్యానీ



మొదలుపెట్టారని తెలిపారు. అనంతరం తల్లులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జంగమ్మ , శోభ, ఆర్ పి మారపల్లి సుజాత , శోభ, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.






## చేనేత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

**రామన్నపేట, జూన్ 11(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పద్మశాలి కుటుంబానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు కొంగరి సుధాకర్ చిన్న కొడుకు కొంగరి యోగేష్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఇడెం రాధ శ్రీనివాస్ బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల ఖర్చులకోసం సంస్థ అధ్యక్షులు ఇడెం రాధ శ్రీనివాస్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గంజి శ్రీను , పున్న వెంకటేశం , కొంగరి జానయ్య , గంజి నర్సింహ్మ , రావీటి సతీష్ , వనం సత్తయ్య పాల్గొన్నారు.

## భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీనివాస్



**మోత్కూరు, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
భువనగిరి శాసనసభ్యులు శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని బుధవారం నాడు ఎన్. ఎస్. యు. ఐ. మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసినట్లు శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## భూ సమస్యలపై శాశ్వత పరిష్కారినికై కృషి

**మోత్కూరు, జూన్ 11(వార్త వేదిక సూర్య):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తు న్నామని తహాశీల్దార్ పి.జ్యోతి. తెలిపారు. బుధవారం నాడు మండలంలోని సదర్శాపురం గ్రామంలో భారతి రెవెన్యూ సదస్సును



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాశీల్దార్ . ఎం.ఉపేందర్, ఆర్.ఐ.లు జే.సుమన్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఇంద్ర కుమార్, సర్వేయర్ ఖజా హమ్మధ్ రికార్డు అసిస్టెంట్లు దాసరి వీరన్న, దొంగ చరణ్ రాజ్, స్వామి, నర్సింహ్మ తదితరులు పాల్గోన్నారు.

**ఎల్ బి నగర్, జూన్ 11(వార్త వేదిక సూర్య):** జస్టిస్ గోష్ కాలేశ్వరం కమిషన్ విచారణకు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరు కావడంతో కెసిఆర్కు మద్దతుగా బుధవారం బి.ఆర్.కె.భవన్కి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం నుంచి భారీ ఎత్తున బిఆర్ఎస్ నాయకులు బయలుదేరారు. అనంతరం బి.ఆర్.కె.భవన్ దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


తేదీ : 11/05/2025, బుధవారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 25,88,516/-**

శ్రీ స్వామి వారికి 1100 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 55,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,95,600/- |
| కైంకర్యములు | - | 500/- |
| సుప్రభాతం. | - | 12,100/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,82,400/- |
| వ్రతాలు | - | 1,82,400/- |
| వాహన పూజలు | - | 6,600/- |
| VIP దర్శనం | - | 2,40,000/- |
| ప్రచారశాఖ | - | 16,035/- |
| పాతగుట్ట | - | 31,600/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,67,000/- |
| యాదఋషి నిలయం | - | 1,01,993/- |
| సువర్ణ పుష్పార్చన | - | 63,200/- |
| శివాలయం | - | 8900/- |
| శాశ్వత పూజలు. | - | 2,500/- |
| పుష్కరిణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 10,79,660/- |
| లాకర్స్ | - | 280/- |
| అన్నదానం | - | 98,248/- |
| లీజెస్ | - | 44,000/- |
| ఇతరములు | - | --- |








## పెండింగ్‌లో ఉన్నా రేషన్ దరఖాస్తుల సమస్యను పరిష్కరించాలి

**మోత్కూరు, జూన్ 11(వార్త వేదిక సూర్య):** గత పదేళ్ల నుంచి నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భా.జ.పా మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం నాడు ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు నిరుపేదలందరికీ రేషన్ కార్డులు అందిస్తామని హామీలు ఇచ్చిందని... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అందులో భాగంగా ప్రజా పాలనలో కొత్త రేషన్ కార్డులకు, అవకాశం ఇచ్చిందన్నారు. ఈ క్రమంలోనే అనేకమంది పాత రేషన్ కార్డులో పేర్లు తొలగించుకున్నారని నేటికీ వారికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చినట్లే ఇచ్చి... ఆన్ లైన్ లో అప్రూవల్ చూపించడం లేదన్నారు. తద్వారా పకృతి అనుసరించి కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న 3 నెలలకు ఒక్క రేషన్ లబ్ధిదారునికి ఐదు కిలోల చొప్పున బియ్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేషన్ కార్డులు అర్హులైన లబ్ధిదారులందరికీ వెంటనే రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భా.జ.పా జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, భా.జపా మండల ప్రధాన కార్యదర్శి వేముల దశరథ, పైళ్ళ సతీష్, భీముడి తిరుమలరెడ్డి, ఉప అధ్యక్షులు లెల్లెల బాలనర్సయ్య మండల్ నాయకులు నల్ల పోగులవెంకన్న, కడమంచి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ కళాశాలలో ఉచిత సీటు సాధించిన మోత్కూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు

**మోత్కూరు, జూన్ 11(వార్త వేదిక సూర్య):** గ్రామీణ విద్యార్థులకు కార్పోరేట్ విద్య"ను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన డి. ఆర్‌డి ఎ పథకంలో భాగంగా జిల్లాలోనే ఉత్తమ మార్కులు సాధించిన మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు లక్ష్మీప్రియ, అక్షయశ్రీ, రోషన్ నాగసాయి ,అన్వేష్ ,సంజయ్, శివ ఆరుగురు విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాలు



పొందారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విద్యార్థులకు కళాశాల ఫీజును పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు.. ఈ సందర్భంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు.

## సూర్యాపేట డిపో నుంచి హైదరాబాద్‌కు ఎలక్ట్రిక్ నూతన బస్సులు ప్రారంభం

**సూర్యాపేట, జూన్ 11 (వార్త వేదిక సూర్య):** ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సులు బుధవారం నాడు సూర్యాపేట డిపో నుంచి ప్రారంభమైయ్యాయి. ఈ బస్సులను బుధవారం సూర్యాపేట నుంచి తిరుమలగిరి, అర్వపల్లి, నుంచి మోత్కూరు మీదుగా జె.బి. ఎస్. ( హైదరాబాద్)కు నడిపిస్తున్నట్లు మోత్కూరు ఆర్టీసీ కంట్రోలర్ ఎల్లయ్య తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికుల సౌలభ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్




బస్సులు ఏర్పాటు చేసినట్లు తద్వారా ఇంధనం పొదుపు కానున్నదని అన్నారు. ఎలక్ట్రిక్ బస్సులలో మహాలక్ష్మీ స్కీం వర్తిస్తుందన్నారు. బుధవారం నాటికి మోత్కూరు మీదుగా ఈ ఎలక్ట్రిక్ బస్సులు సూర్యాపేట డిపో చెందిన ఆర్టీసీ అధికారులు 3 బస్సులనుకేటాయించారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

**పెద్ద శంకరంపేట్,జూన్ 11(వార్త వేదిక సూర్య):**
ఏరువాక పౌర్ణమి వేడుకలను పెద్ద శంకరంపేట మండల ప్రజలు ఆయా గ్రామాల్లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు.. రైతుల పంటలు ప్రారంభించే ముందు వచ్చే తొలి పండుగ కావడంతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.. పెద్ద శంకరంపేట, చిలపల్లి, కమలాపూర్, గొట్టిముక్కుల, మల్కాపూర్, కొత్తపేట తదితర గ్రామాలలో రైతులు కాడెద్దులతో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.. కాడెద్దుల



ఊరేగింపు ఆయా గ్రామాలలో ఉత్సాహంగా సాగింది.. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నీ రైతు కుటుంబాలు ఉదయాన్నే లేచి స్నానాలు ఆచరించి పిండి వంటలు చేసి ఆయా గ్రామాలలో ఉన్న గ్రామ దేవతలకు నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.







## ముక్తాపూర్‌లో సినిమా షూటింగ్

**భూదాన్ పోచంపల్లి, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
మండలంలోని ముక్తాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో మైత్రి మూవీ మేకర్స్ ప్రొడక్షన్ పై ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా షూటింగ్ బుధవారం నిర్వహించారు. కన్నడ హీరో ఉపేంద్ర ఎద్దుల బండిపై వెళ్తుండగా నినాదాలు చేస్తున్న సన్నివేశ పొలంలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతుకు దళారులకు జరుగుతున్న సంభాషణలు చిత్రీకరించారు.

ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా కుటుంబ కథా చిత్రం అని, సిని ఆర్టిస్టులు తెలిపారు. ఈ చిత్రంలో హీరో రామ్ పోతినేని, హీరోయిన్ భాగ్యశ్రీ బ్రోస్, కన్నడ హీరో ఉపేంద్ర, నటుడు రాజీవ్ కనకాల, నిర్మాతలు నవీన్ ఎర్నేని, రవి ఎల మంచిలి, దర్శకుడు మహేష్ బాబు, సీఈవో చెర్రీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ హరి తుమ్మల, ప్రొడ్యూసర్ డిజైనర్ అవినాష్ కొల్ల, ఎడిటర్ శ్రీ కర్ ప్రసాద్, డిఓపి సిద్ధార్థ నూని, మ్యూజిక్ డైరెక్టర్ వివేక్, మెర్విన్, ప్రొడక్షన్ కంట్రోలర్ ఉమా శంకర్,రాజు , ప్రొడక్షన్ మేనేజర్ లు నరేష్, జగదీష్ తదితరులు వ్య హరించారు .

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇండ్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేస్తున్నాం

### - మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

**భువనగిరి, జూన్ 11 (వార్త వేదిక సూర్య):**
భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడితే ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో పేదవాడికి సొంతిల్లు నిర్మాణం చేపిస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నిజం చేస్తూ భువనగిరి పట్టణ 23వ వార్డులో స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో బుధవారం 21 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ చేసి శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని భూమి పూజ చేసి ఇండ్లకు మొగ్గ పోయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాపకంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు సొంతిల్లు లేక అద్దెలు కట్టలేని దుస్థితిలో ఉన్న పేద ప్రజలకు సొంతిల్లు కలను నిజం చేస్తు ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు విడుతలవారీగా మంజూరు చేస్తూ పేద ప్రజలకు కనీస మౌలిక వసతులు అందాలని





ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటింటి గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల వరకు పెంపు గత పది సంవత్సరాల నుండి నూతన వివాహాలు చేసుకున్న వారికి రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్న వారికి నూతన రేషన్ కార్డుల మంజూరు చేయడం రేషన్ కార్డు కలిగి ఉన్న వారికి దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకం ద్వారా ఒక వ్యక్తికి ఆరు కిలోల సన్న ఇవ్వడం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ సన్నా వడ్లకు లకు 500 బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు 23వ వార్డులో 236 మంది ఇందిరమ్మ ఇండ్ల పథకంకు దరఖాస్తు చేసుకోగా 86 ఇండ్లు మంజూరు కావడం జరిగింది.

మొదటి విడతగా 21 ఇండ్లకు మంజూరు పత్రాలు అందించడం జరిగింది ఇండ్లు రాని వారు నిరాశకు గురికావద్దని ప్రతి ఒక్కరికి ఇండ్లు వచ్చే విధంగా మేము అండగా ఉండి తోడుంటామని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రవివర్ధన్ పోకల నాగరాజు బర్రె ప్రభాకర్ నర్సింగరావు ప్రవీణ్ నవీన్ సాయి ఎల్లమ్మ మాధవి, కృష్ణమ్మ అండాలు వార్డు స్పెషలాఫీసర్ పొట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.







## ప్రభుత్వ పాఠశాలలలో మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశుభ్రత పిచ్చి మొక్కలు తొలగింపుకు చర్యలు

### మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్

**మోత్కూరు, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉన్నతాధికారులు సూచన మేరకు బుధవారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప, బుజిలాపురం, కొండాపురం, రాజన్న గూడెం, ఆరెగూడెం, పద్మశాలి కాలనీ, ఇంద్రానగర్, కాశవారిగూడెంలలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి స్కూళ్లలో పేరుకపోయిన చెత్తాచెదారం,, పిచ్చి మొక్కలను మున్సిపల్ సిబ్బంది తొలగించినట్లు మున్సిపల్ కమీషనర్ కే.సతీష్ కుమార్ చెప్పారు.

అదేవిధంగా పాఠశాలలో తరగతి గదులను, మూత్రశాలలు శుభ్ర పర్చినట్లు . తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరస్వామి ఆయా ఆఫీసర్లు ,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.





## కాలనీ వాసులకు అండగా భారతీయ జనతా పార్టీ

### సమస్యను కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించిన బీజెపి నేత

### ధన్యవాదాలు తెలిపిన సీ ఎన్ రెడ్డి కాలనీ వాసులు

**మహేశ్వరం, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని మల్లాపూర్ ఆర్.సి ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న సీ ఎన్ రెడ్డి నగర్ కాలనీ లో గత మూడు నెలలుగా చెత్తను మున్సిపల్ సిబ్బంది సేకరించడం లేదని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుపోకవడం తో కాలనీ వాసులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజెపి బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, నీ కాలనీ వాసులు ఆశ్రయించ గా అక్కడున్న సమస్యను తెలుసుకొని బడంగ్ పేట్ కమిషనర్ దృష్టి కి తీసుకెళ్లగా స్పందించిన కమిషనర్ వెంటనే మున్సిపల్ సిబ్బంది ని అక్కడికి పంపించి చెత్తను తొలగించడం జరిగింది. ఇక్కడ నివసిస్తున్న ఒక వర్గం పారిశుద్ధ కార్మికుల పై దాడికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రామకృష్ణా రెడ్డి.దమూడు నెలలుగా మున్సిపల్ సిబ్బంది చెత్తను సేకరించకపోవడం దారుణం అన్నారు.

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వందరోజుల యాక్షన్ ప్లాన్ లో పారిశుద్ధ సమస్యలు కనపడటం లేదు అంటూ రామకృష్ణారెడ్డి, అధికారులను ప్రశ్నించారు.

బడంగ్ పేట్ శానిటేషన్ అధికారులు కాలనీలో పారిశుద్ధ సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని సూచించారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యను కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించినందుకు భారతీయ జనతా పార్టీ నాయకులకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యలకు అండగా బిజెపి ఉంటుందని రామకృష్ణా రెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగపతి నాయక్, క్యారగారి అరవింద్, గడ్డం మధు తేజ, కిరణ్ రాజ్, చైతన్య, సీఎన్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు,

## నేడు పాఠశాలల ప్రారంభానికి శుభ్రం చేసుకుంటున్న ఉపాధ్యాయులు

**మొయినాబాద్,జూన్ 11(వార్త వేదిక సూర్య):** మండల, మున్సివల్ వరిధిలోని ఆయా జిల్లా వరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలలను అన్ని విధాలుగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేసుకున్నారు. పాఠశాలల వునప్రారంభం గురువారం ఉండడంతో మొదటి రోజు బుధవారం రోజు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాలలను శుభ్రం చేయించారు. నీటితో కడిగించారు. పాఠశాలల ముందు పిచ్చి



మొక్కలను తొలగించే కార్యక్రమాలను ఉపాధ్యాయులతో పాటు సిబ్బందితో నిర్వహించారు. దీంతో ఆయా పాఠశాలల్లో శ్రమదాన కార్యక్రమం కనబడింది. నేడుగురువారం పాఠశాలలు వున: ప్రారంభం ఉండడంతో అన్ని సిద్ధం చేసుకుంటున్నామని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.







## రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగము చేసుకోవాలి

**వేలిమి నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి**

**చిట్యాల రూరల్,జూన్ 11(వార్తా వేదిక సూర్య):** చిట్యాల మండల రెవిన్యూ అధికారుల ఆద్వర్యంలో పిట్టంపల్లిగ్రామంలో భూ భారతి చట్టం అవగాహన రెవిన్యూ సదస్సులి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి పాల్గొని మాట్లాడారు....
రెవిన్యూ సదస్సును రైతు సద్వినియోగం చేసుకోవాలని, భూ భారతిలి ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిట్యాల తహశీల్దారు కృష్ణా నాయక్ ఆర్ ఐ అమర్ నాథ్ రెడ్డి , రెవిన్యూ అధికారులు శశిధర్ , రాంబాబు గారు , పిఎసిఎస్ సీఈవో బొంతల రాజి రెడ్డి మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చే బాధ్యత దొరకడం నా అదృష్టం

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, జూన్ 11(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై దేవరకొండ నియోజక వర్గ ఎంపీడీఓలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలి విడతలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు ఇప్పటికే అందజేయడం జరిగింది అని అన్నారు.



తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరుగుతుంది మిగతా రెండు, మూడు, నాలుగు విడతలలో కూడా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం లబ్దిదారుల కళ్లల్లో ఆనందం,పేదల కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదనే సాక్ష్యం.
దేవరకొండలోని గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపే సరికొత్త పథకానికి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు అని పేర్కొన్నారు.
భూ యాజమాన్యపు హక్కులు కల్పించే ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కింద నియోజక వర్గంలో 93 మందికి మంజూరు.ప్రతి రైతుకు సోలార్ పంపుసెట్టు ఇవ్వడం ద్వారా విద్యుత్ అవసరం లేకుండా స్వయంగా ఆదాయాన్ని పెంచుకోవడానికి "ఇందిర సౌర గిరి జల వికాసం" తీసుకోవచ్చాం అని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ డి ఈ నాగేందర్ గౌడ్, డిటిడిఓ ఛత్రు నాయక్,మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి,ఎంపీడీఓలు, ఏ ఈ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వల్లనే సామాజిక న్యాయం సాధ్యం

**మాల మహానాడు జిల్లా నాయకులు రెడ్డి మల్ల శ్రీనివాస్**



**దేవరకొండ, జూన్ 11(వార్తా వేదిక సూర్య):** మంత్రివర్గంలో మాల మాదిగల కు సమానంగా మంత్రివర్గంలో చోటు కల్పించడంలో సమాన న్యాయం చేశారని మంత్రివర్గంలోకి గడ్డం వివేక్ ను తీసుకోవడం పట్ల బుధవారం నాడు మాల మానాడు జిల్లా నాయకులు రెడ్డి మల్ల శ్రీనివాస్ అరిషం వ్యక్తం చేశారు క్యాబినెట్లో చేరిన మంత్రి వివేక్ కు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తూ ఉండటం గర్వించదగ్గ విషయమని ఒక ప్రకటనలో తెలిపారు ఇందిరమ్మ రాజ్యం పేదలు బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేయటం సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు.

## ఎరువుల దుకాణంలో అకస్మాత్తుగా తనిఖీ

**దేవరకొండ జూన్ 11(వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం లోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు మండల వ్యవసాయ అధికారి వై జానకి రాములు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ ఎస్.కె. గౌస్ ఆధ్వర్యంలో సమయుక్తంగా ఎరువుల దుకాణంల పై అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు డీలర్లు విత్తనములు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా అమ్మ రాదని



హెచ్చరించారు ఎరువుల విక్రయాలు కేవలం ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే జరపాలని సూచించారు.
విత్తనాలు ఎరువులు పురుగుల మందులు కేవలం లైసెన్స్ గల డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు రైతులు తప్పక రసీదులు తీసుకోవాలని సూచించారు ఏ ఈ. సుభాష్ హెడ్ కానిస్టేబుల్. కే. నరసింహారెడ్డి పి.సి. మహమ్మద్ ఏఈలు సురేష్ మల్లేష్ స్థానిక డీలర్లు పాల్గొనడం జరిగినది

# కిడ్నాప్ గురైన బాలున్ని కాపాడిన నల్లగొండ జిల్లా పోలీసులు

- **(07) గంటలలోపు కిడ్నాప్ కేసును ఛేదించిన నల్లగొండ జిల్లా పోలీసులు**
- **నల్లగొండ జిల్లా పోలీసులు ను ప్రశంసించిన నల్లొండ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్, ఐ పి ఎస్**








**నల్లగొండ , జూన్ 11 (వార్త వేదిక సూర్య):**
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నాప్ కు గురైన (20) నెలల బాలున్ని నల్లగొండ జిల్లా పోలీసులు (07) గంటలలోపు ఛేదించి సురక్షితంగా కాపాడి తల్లితండ్రులకు అప్పగించారు. నిన్న మధ్యాహ్నం నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 20 నెలల బాలుడు కిడ్నాప్ గురైన ఘటనలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వెంటనే నల్లగొండ డి ఎస్ పి కె.శివరాం రెడ్డి ఆధ్వర్యంలో (04) బృంధాలుగా ఏర్పడి ఆసుపత్రి సి సి టివి కెమెరాలు పరిశీలించి, ఆర్ టి సి బస్ స్టాండ్ లో విచారణ జరిపి సమాచారము సేకరించి, సాంకేతిక పరిజ్ఞానముతో నేరస్తులను గుర్తించి బాలున్ని 07 గంటలలోపు కనిపెట్టి తల్లితండ్రులకు అప్పగించారు.
కేసు వివరాల్లోకి వెళితే..మిర్యాలగూడెం మండలము తుంగ పాడు గ్రామానికి చెందిన బైరం అంజిబాబు ,బాగ్యలక్ష్మి దంపతులకు సుమారు (20) నెలల వయస్సు గల సోమేశ్వర కుమార్ అనే కొడుకు ఉన్నాడు. ప్రస్తుతము బాగ్యలక్ష్మి (08) నెలల గర్భవతిగా ఉంది. ఆమెకు ఆరోగ్యము బాగా లేకపోవడంతో తేది 08-06-2025 రోజున ఆమె భర్త,కుమారుడు తో పాటు వచ్చి పక్కన వుండే కుంచం పార్వతమ్మతో కలిసి నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఆసుపత్రిలోని లేబర్ వార్డులో అడ్మిట్ అయ్యింది. అప్పటినుండి ఆమె బాగోగులు ఆమెతో వచ్చిన కుంచం పార్వతమ్మ చూస్తోంది. నిన్న అనగా తేది 10-06-2025 రోజున మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో గవర్నమెంట్ ఆసుపత్రిలో వున్న ప్రసూతి విభాగము ముందు బాలుని తల్లి తో పాటు పార్వతమ్మ చెట్టు క్రింధ కూర్చుని బాలునితో కలిసి యుండగా, అక్కడే వున్న ఇద్దరు గుర్తు తెలియని మహిళలు వారితో మాటలు కలిపి మోసపూరితంగా పరిచయము పెంచుకుని బాలున్ని ఆడిస్తున్నట్లు నటిస్తూ, మీరిద్దరు బోజనము చేసిరండి మేము బాలున్ని చూసుకుంటాము అని నమ్మించగా వారిద్దరు బోజనానికి వెళ్ళగా అధే ఆధునుగా బావించి ఆ ఇద్దరు గుర్తు తెలియని మహిళలు బాలున్ని కిడ్నాప్ చేసుకుని పారిపోయారు. ఈ విషయము గురించి నల్లగొండ టూటౌన్ పోలీసు స్టేషన్ లో బాలుని కుటుంబంతో పాటు వచ్చిన కుంచం పార్వతమ్మ పిర్యాధు చేయగా కిడ్నాప్ కేసు నమోధు చేసుకోని 4 టీములుగా ఏర్పాటు చేసి (07) గంటల లోనే నేరస్థురాళ్ళను గుండాల మండలము పెద్ద పడిశాల గ్రామములోని ఎ-1 తల్లి గారింటి వద్ధ పట్టుకొని బాలుడిని సురక్షితంగా రక్షించారు.

### నేరస్థురాళ్ళు కిడ్నాప్ చేయుటకు గల కారణాలు:

నేరస్థురాలు ఎ-1)నారాయణదాసు అరుణ కు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. ఆమె కొడుకు ఇటీవల ఒక సంవత్సరము క్రితము ఆత్మహత్య చేసుకుని చనిపోగా, ఆమె మగపిల్లల మీధ ప్రేమతో ఏవిధంగా నైనా ఒక బాలున్ని తీసుకుని వచ్చి పెంచుకోవాలని దురాలోచనతో, ధమ్మాయిగూడ లో తాను నివసిస్తున్న ఇంటి పక్కన గల మరో నేరస్థురాలు ఎ-2)జంతిక సుక్కమ్మ (పొలుదురు సుగుణమ్మ) తో చెప్పగా వారిద్దరు కలిసి నల్లగొండ బస్ స్టాండ్ మరియు ఆసుపత్రి ఏరియాలో చిన్న పిల్లలు వారి తల్లిదండ్రులతో వుంటారు. వారి తల్లి తండ్రులు లేని సమయము చూసి పిల్లవాడిని కిడ్నాప్ చేసి ఎవరికి తెలియకుండా హైదరాబాద్ కు తీసుకు వెళ్లాలని నిర్ణయించుకుని, నిన్న అనగా తేది 10-06-2025 రోజున నేరస్థులు ఇద్దరు కలిసి నల్లగొండ గవర్నమెంట్ ఆసుపత్రికి వచ్చి అక్కడ ప్రసూతి విభాగము ముందు బాలుని తల్లి వారితో వచ్చిన పార్వతమ్మ చెట్టు క్రింద కూర్చుని బాలునితో కలిసి ఉండగా అక్కడే వున్న నేరస్థులు వారితో మాటలు కలిపి, మోసపూరితంగా పరిచయము పెంచుకుని, బాలున్ని ఆడిస్తున్నట్లు నటిస్తూ, వారితో మీరిద్దరు బోజనము చేసిరండి మేము బాలున్ని చూసుకుంటాము అని మ్మించగా, వారిద్దరు బోజనానికి వెళ్ళగా అదే ఆదునుగా బావించి నేరస్థురాళ్ళు బాలున్ని కిడ్నాప్ చేసుకుని పారిపోయారు. ఈ కేసును నల్లగొండ డి ఎస్ పి కె.శివరాం రెడ్డి అధ్వర్యంలో (07) గంటలలో ఛేధించిన పోలీసు సిబ్బంధి టూ టౌన్ సి ఐ ఎస్ రాఘవ రావు, నార్కట్ పల్లి సిఐ నాగరాజు, నల్లగొండ టూటౌన్ ఎస్ఐ వై.సైదులు, ఎస్ ఐ యు.సతీష్ లు, భువనగిరి పట్టణ సిఐ శ్రీ రమేష్, హెచ్ సి 467, పి.రాజు, పి సి 3010 సాగర్ శంకర్, పి సి 3067 లావూరి బాలకోటి, పి సి జానకి రామ్, పి సి తిరుమలేష్ లను నల్లగొండ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్, ఐ పి ఎస్ అభినందించారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, జూన్ 11(వార్తా వేదిక సూర్య):** భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రెవెన్యూ సదస్సుల లో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, ఏపీ లింగోటం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ.. వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని, ఒకవేళ ఎవరైనా రెవెన్యూ సదస్సులకు హాజరు కాలేకపోతే, ఈనెల 20 వరకు నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్టప్రకారం వెసులుబాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సుల్లో భూములకు సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, అందువల్ల వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు.

అంతకుముందు కలెక్టర్ నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని 2 వ అంగన్వాడి కేంద్రాన్నిసందర్శించి "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రా నికి వచ్చిన గర్భిణి స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలతో మాట్లాడి ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం,




చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యపై తీసుకుంటున్న చర్యలు వివరించారు .ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరిని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయించాలని, అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు కూడా అంగన్వాడీ లో నమోదు కావాలని, దీనిద్వారా ప్రభుత్వం వారికై ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు మంచి అవకాశం ఉందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు సమయానికి పరీక్షలు చేయించుకోవడంతో పాటు, పౌష్టికాహారం తీసుకోవాలని, లేనట్లయితే జన్యు లోపంతో పిల్లలు పుట్టే అవకాశాలు ఉన్నాయని, అంతేకాక పుట్టిన తర్వాత చనిపోయేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జన్యు పరమైన లోపాలతో పిల్లలు పుట్టకుండా ఉండేందుకు మేనరికం వివాహాలు, మూఢనమ్మకాల వంటివి పాటించవద్దని కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం తో పాటు, ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెళ్లయిన మహిళలు గర్భిణీ కావాలనుకున్నప్పుడు 3 నెలల ముందు నుండే ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పోషకాహారంతో పాటు, మెను లో ఎగ్ బిర్యానీ ని చేర్చడం జరిగిందని, దీనివల్ల ఆరోగ్యం బాగా మెరుగవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్న పిల్లలతో రైమ్స్ పాడించారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, నార్కెట్పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరావు, సిడిపిఓ హరిత తదితరులు ఉన్నారు.

# ఇసుకను తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారానే సరఫరా చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం**

**నల్లగొండ, జూన్ 11 (వార్తా వేదిక సూర్య):**
ఇకపై అన్ని రకాల నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకను తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీ ఎం డి సి ) ద్వారానే సరఫరా చేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.ఇందుకుగాను ఇరిగేషన్ ప్రాజెక్టులు, ప్రభుత్వ పనులు,ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పనుల వారిగా సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు జాబితాలను సమర్పించాలని కోరారు. బుధవారం ఆమె తన చాంబర్లో ఇందిరమ్మ ఇండ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, మిషన్ భవిత కేంద్రాల నిర్మాణం, ప్రభుత్వ పనులకు సరఫరా చేసే ఇసుక సరఫరా పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్న మొత్తం నుండి అధిక మొత్తంలో అవసరమయ్యే ఇసుకను ఇకపై టి జి ఎమ్ డి సి ద్వారా మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. అందువల్ల అన్ని నిర్మాణ ఏజెన్సీలు ప్రభుత్వ నియమ నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు స్థానిక వాగుల నుండి నేరుగా



ఇసుకను తీసుకోవద్దని, అవసరమైన ఇసుకకై ముందే అనుమతులకు సమర్పించాలని, ఇందులో భాగంగా ఆయా మండలాల వారీగా ఇసుక లభ్యమయ్యే వనరులను మైనింగ్ శాఖ జాబితా సమర్పించాలని జిల్లా మైనింగ్ అధికారిని ఆదేశించారు. అలాగే ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబం ధించిన నిర్మాణ పనుల వివరాలను సైతం జాబితా సమర్పిం చాల్సిందిగా జిల్లా ఇరిగేషన్ అధికారిని ఆమె ఆదేశించారు.ఆయా నిర్మాణాలకు సంబంధించి ఎంత ఇసుక అవసరమో అంతే వినియోగించాలని, పరిమితికి మించి ఇసుకను వినియోగించ రాదని తెలిపారు .ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత క్రమంలో ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు .ఇందుకుగాను ఆయా ప్రాజెక్టుల కింద పనులు జరిగేచోట కొత్త ప్రతిపాదనలు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇకపై డి ఎం ఎఫ్ టి, ఎస్ డి ఎఫ్ ద్వారానిధులు మంజూరు చేయవలసి వస్తే నిధుల మంజూరు సమయంలో తప్పనిసరిగా టిజీ ఎం డి సి ద్వారా అనుమతి పొందిన ఇసుక బిల్లులను సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలలో సైతం ఇసుకకు టీజీఎండిసి అనుమతులు తీసుకోవాలన్నారు.
రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మైనింగ్ అధికారి శామ్యూల్ జాకబ్, గృహ నిర్మాణ సంస్థ పిడి రాజ్ కుమార్, జిల్లా ఇరిగేషన్ అధికారి నాగార్జున, వై టి పి ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుపతయ్య ,
ఇరిగేషన్ ప్రాజెక్టు ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వైఫల్యాలను అధిగమించడం ద్వారానే
# విజయాలను సాధిస్తాం..

**- ట్రాఫిక్ సి.ఐ. మహాలక్ష్మయ్య**

**నల్లగొండ , జూన్ 11 (వార్త వేదిక సూర్య):**
వైఫల్యాలను అధిగమించడానికి కొత్త విషయాలను నేర్చుకోవడం ద్వారనే విజయాలను సాధిస్తారని నల్లగొండ ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య చెప్పారు. బుదవారం ఎంవియన్ విజ్ఞాన కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్స్ పంపిణి చేశారు. పై చదువులకు వెళ్లాలంటే ఒకటో తరగతి ఎంత ముఖ్యమో కంప్యూటర్ విద్యను అభ్యసించాలంటే పిజిడిసిఏ అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థులు చదువుకొవడానికి ప్రస్తుతం నల్లగొండలో ఎంవియన్ విజ్ఞాన కేంద్రం ఇంత పెద్ద అవకాశం కల్పిచడాన్ని అభినందించారు. కంప్యూటర్తో పాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. సమజాభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని, విలువలతో జీవనం కొనసాగించాలన్నారు. అలాగే మన విద్యార్థులు విదేశి విధ్యార్థుల కంటే గ్రామర్లో, అక్షరదోషాలు రాకుండా ఉండటంలో ముందుటున్నారని అన్నారు. పోటి పరిక్షలకు ప్రిపేరు అయ్యే విధ్యార్థులకు అంగ్ల బాషలో కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యమని చెప్పారు. గొప్ప, పెద్ద వారు కూడా క్రింది నుండి వచ్చిన వారేనని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చే విధ్యార్థులు కూడా ఆస్థాయికి ఎదగాలని చేరుకోవాలని అన్నారు. మనం నిర్దేశించుకున్న లక్ష్యం, పని, కర్తవ్యంపై అంకితభావంతో పని చేస్తే అ లక్ష్యానికి చేరుకుంటామని అన్నారు. మన బలాలు, బలహీనతలు మనం తెలుసుకోని వాటిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అలా చేస్తేనే పోటి ప్రపంచంలో మన ఉనికిని చాటుతామని అన్నారు. ఈ కేంద్రం నిర్వహిస్తున్న సేవలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఎంవివన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య మాట్లాడుతూ..



ఇప్పటి వరకు కంప్యూటర్ శిక్షణా మా దగ్గర 22వేల మంది విద్యార్థులకు పైగా శిక్షణా పోందారని గుర్తు చేశారు. ఇప్పటికే విద్యా, వైద్యం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి తమ సంస్థ కృషిచేస్తుందని చెప్పారు. 2011లో సంస్థను ప్రారంభించిననాటినుండి అనేక దాతల సహకారంతో ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు కోచింగ్లు, గ్రంథాలయం నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్, కరాటే శిక్షణాకేంద్రం, షుగర్, బిపి, మూర్ఛ, పక్షవాతం ఉన్నవారికి ప్రతినెలా మూడవ ఆదివారం పరీక్షించి కేవలం రూ.100లకే నెలకు సరిపడు మందులు ఇస్తున్నట్లు గుర్తుచేశారు. ప్రపంచవ్యాపిత టెక్నాలజీ అరచేతిలోకి రావటం, అట్టి విజ్ఞానమును అందరికి అందేలా కృషి చేయాల్సిన అనేక మంది సామాజికవేత్తలు, సంస్థలపై బాధ్యత ఉందని అన్నారు. ప్రజల కోసం ప్రగతి కోసం సైన్స్ ఉపయోగపడాలని అన్నారు. సమాజం నిరంతరం మారుతుంది కాబట్టి మార్పు కనుగుణంగా ప్రతి ఒకరు మారాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య, ఎంవియన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వహణ కార్యదర్శి పి నర్సిరెడ్డి, గ్రంధాలయ ఇంచార్జీ పి. యాదగిరి, ఫ్యాకల్టీ పి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్కు నోటీసులు
# కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రే

**- టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు**



**దేవరకొండ, జూన్ 11(వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే ఎలాంటి లోపాలు లేని కాళేశ్వరం ప్రాజెక్టుపై విషంకక్కుతూ ఆయనకు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలో భాగమేనని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములరాజు ఆరోపించారు కాలేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ అన్నారం ,సుందిళ్ల బరాజ్ విచారణకు ఏర్పాటైన కమిషన్ ముందుకు బి ఆర్ ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు హాజరైన నేపథ్యంలో స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ గారిని విచారణ పిలవడానికి యావత్ తెలంగాణ ప్రజలందరూ కూడా బ్లాక్ డే గా పరిగణిస్తున్నారని కేసులు విచారణకు భయపడలేదు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే కక్ష సాధింపుల పరువానికి తెరలేపిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని అన్నారు. సబ్బండ వర్గాలను కలుపుకొని సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ తెచ్చి దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి నిరంతరం శ్రమించి తెలంగాణ బాగును ఆశించిన కేసీఆర్ ని విచారణ పేరిట వేధింపులకు గురిచేయలని కాంగ్రెస్ చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైపల్యం చెంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను కక్షసాధింపు చర్యలతో ఇబ్బంది పెట్టలని చూస్తుందని 18 నెలలకే కాంగ్రెస్ పరిపాలన తెలంగాణకు శాపంగా మారిందని ప్రజలందరూ అనుకుంటున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల కుట్రలకు సమాధానంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్వహించారని పేర్కొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**చౌటుప్పల్, జూన్ 11 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామానికి చెందిన సోమ బుచ్చి రెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో వైద్య సహాయం కోసం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ నీటి సంఘం చైర్మన్ కాసర్ల నర్సిరెడ్డి ఆకస్మిక మృతి

**చౌటుప్పల్, జూన్ 11 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లక్కారం గ్రామ నీటి సంఘం మాజీ చైర్మన్, డిసిసి ప్రధాన కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తండ్రి కాసర్ల నర్సిరెడ్డి (65) ఆరోగ్యంతో నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్ తో మంగళవారం రాత్రి మరణించారు. రైతుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ అందరితో కలుపుగోలుగా ఉండే కాసర్ల నర్సిరెడ్డి ఆకస్మికంగా మరణించడం పట్ల చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సర్పంచ్ లు పబ్బు రాజు గౌడ్, పాశం సంజయ్ బాబు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్ తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలిపారు. ఆయన కుటుంబానికి తమ సానుభూతిని ప్రకటించారు.


కాసర్ల నర్సిరెడ్డి (ఫైల్ ఫోటో)

## వేణు యాదవ్‌కు సన్మానం

**చౌటుప్పల్, జూన్ 11 (వార్త వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ నూతన కార్యవర్గం విస్తరణలో భాగంగా మున్సిపల్ పరిధిలోని తంగడపల్లికి చెందిన గుండెబోయిన వేణు యాదవ్ ను పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ బుధవారం అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో వేణు యాదవ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్, కడారి ఐలయ్య,



గుండెబోయిన సత్యనారాయణ, నల్ల పర్వతాలు, ఆవుల ఏసు, గంగనబోయిన వెంకటేష్, మార్గం నర్సింహా, నల్ల గణేష్, గజ్జి పాండు, మార్గం వెంకటేష్, స్వామి, ఆవుల ఇస్తారీ, రాజు, ఎర్రసాని విజయ్ కుమార్, మెండే మల్లేశం, బుచ్చయ్య, ఎర్రగోని మల్లేష్, గుండెబోయిన రమేష్, చినుకని శివప్రసాద్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అవగాహన పెంచుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ మహాదేవప్ప**

**మొయినాబాద్,జూన్ 11(వార్త వేదిక సూర్య):** రైతులు పండించే పంటలపై అవగాహన పెంచుకుంటే ఆర్థికలాభాలు ఎంతో బాగుంటాయని తెలంగాణ రాష్ట్ర రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ మహాదేవప్ప అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ముర్తుజాగూడ గ్రామంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మహాదేవప్ప మాట్లాడుతూ రైతులు అధికారుల సూచనలు పాటించినప్పుడే అధిక లాభాలు పొందుతారన్నారు. పంటల ఉత్పత్తిలో రైతులు చేసుకుంటున్న పనుల్లో అవగాహన ఎంతో



ముఖ్యమని సలహాలు పాటిస్తే మంచి లాభాలు ఆర్జిస్తారని ఆయన అన్నారు. భూసార పరీక్షలు మట్టి సేకరణ విధానం, నెలలోని పోషకాలు వంటి మార్పులను చేసుకున్నప్పుడే మార్కెట్లో విత్తనాలు నాణ్యంగా ఉన్నప్పుడే తమకు ఎలాంటి నష్టం వాటిల్లదని సూచించారు. ప్రస్తుత సీజన్లో రైతులు మంచి ఆర్థిక లాభాలు పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయాదవ్, గ్రామ పంచాయతీ కోఆప్షన్ మెంబర్ రాంచంద్రారెడ్డి, నాయకులు విక్రమ్రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత పరిశ్రమను ప్రభుత్వం పరిరక్షించాలి

- సంక్షోభంలో చేనేత పరిశ్రమ
- చేనేత రంగ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి
- చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా

**చౌటుప్పల్, జూన్ 11 (వార్త వేదిక సూర్య):**
సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి పరిశ్రమను పరిరక్షించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... దేశంలో వ్యవసాయం తరువాత ఎంతో ప్రధాన్యత కలిగిన చేనేత పరిశ్రమ, పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్వీర్యం అవుతుందని అన్నారు. చేనేత కార్మికులు నేసిన బట్టలు కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నా, ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫి రెండు లక్షలకు పెంచి అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించి, కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, గోశిక కర్ణాకర్, కందగట్ల గణేష్, చెన్న రాజేష్, వనం ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బత్తుల విప్లవ్ జన్మదిన వేడుకలు

**ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ, అన్నదానం**

**చౌటుప్పల్, జూన్ 11 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను బుధవారం పార్టీ శ్రేణులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు విప్లవ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సిపిఎం మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, దండ అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప రాజు, బోయ దేవేందర్, సుర్వి నరసింహ, రాచకొండ భార్గవ్, పబ్బు శ్రీకాంత్, తొర్పునూరి రవి, వీరమల్ల సత్తయ్య, మలిగే మల్లేశం, ఆవుల యేసు, ఎరసాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.









## ఘనంగా బత్తుల విప్లవ్ గౌడ్ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన విప్లవ్ గౌడ్ అభిమానులు**

**చౌటుప్పల్, జూన్ 11 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో చౌటుప్పల్ మాజీ వార్డు సభ్యులు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు యువ కిశోరం బత్తుల విప్లవ్ గౌడ్ జన్మదిన వేడుక సందర్భంగా వారి అభిమానులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తుల విప్లవ్ గౌడ్ అభిమానులు షాది ఖానా చైర్మన్ ఎండి కరీం, ఎండి ఎజాస్, ఆవుల యేసు యాదవ్, మైలారం రాఘవేంద్ర, మైలారం శ్రీశైలం, ఉడుగు వెంకటేశం గౌడ్, హారిఫ్, బడుగు అంజయ్య, రియాజ్, అధిక సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.




# డ్రైనేజీ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశం

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలాదేవ్‌పల్లి, బుద్వేల్ స్టేషన్ వెనుక గల నేతాజీ నగర్ వెళ్లే రోడ్డు దారిలో డ్రైనేజీ నీరు రోడ్డుపై పొంగిపొర్లుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం జి హెచ్ ఎం సి మరియు హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ & ఎస్ బి అధికారులతో కలిసి సమస్యను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్య మీ కంటికి కనబడటం లేదా? పై అధికారుల సూచనలు లేదా మాకు వివరించే బాధ్యత మీకు లేదా? అని నిలదీశారు. మురుగునీటితో పాటు వర్షపు నీరు కూడా రోడ్లపై ప్రవహిస్తుండటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ప్రజలు రోగాల బారిన పడితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సమస్య చిన్నదిగా ఉన్నప్పుడే సరైన పరిష్కారం చేసి ఉంటే ఇంత పెద్దదిగా మారేది కాదని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా వెంటనే డ్రైనేజీ శుభ్రపరిచే అత్యవసర పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం పూర్తి సమస్య తీరే వరకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మీ నిర్లక్ష్యం వల్ల ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని కోల్పోతున్నారు అని పేర్కొంటూ త్వరగా పని ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్, సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, జగన్, పురుషోత్తం రెడ్డి, మన్మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, తలారి చిన్న బాలకృష్ణ, రాంబాబు రాజు, వెంకటరమణ, సురేష్, పరమేష్, అంజి రెడ్డి, శంకర్ రెడ్డి, జి హెచ్ ఎం సి ఎ ఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ & ఎస్ బి ప్రసాద్, వినయ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# కమిషన్ ఎదుట ధైర్యంగా కేసీఆర్

**కాళేశ్వరం పట్ల ప్రజల నమ్మకమే బలమన్న బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్**

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 11(వార్త వేదిక సూర్య):**
తెలంగాణను నీటి రంగంలో స్వయం సమృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దిన కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న విచారణలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) బుధవారం కమిషన్ ముందు హాజరయ్యారు. బీఆర్కే భవన్‌లో జస్టిస్ పి.సి. ఘోష్ నేతృత్వంలోని కమిషన్ విచారణకు కేసీఆర్ చేరుకోగానే పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు హాజరై ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ నుండి వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, యువజన నాయకులు కమిషన్ విచారణ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కుర్మ మాట్లాడుతూ... కాళేశ్వరం కేసీఆర్ మానస పుత్రిక మాత్రమే కాదు, ప్రతి రైతు మనసు. ఇది ఆయన దూరదృష్టిని, పట్టుదలను ప్రతిబింబించే ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు దేశమంతా మెచ్చిన ఘనత, కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం అక్కసుతో అబద్దపు ఆరోపణలు చేస్తోంది. నిష్కళంకంగా, ధైర్యంగా కేసీఆర్ విచారణకు హాజరయ్యారు. ఇది ఆయన నిజాయితీకి నిదర్శనం. మేం ఎల్లప్పుడూ ఆయన వెన్నంటే ఉంటాం. అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో సుభాష్ రెడ్డి, అర్చన జయ ప్రకాష్, సీత్తారి, రమేష్ ముదిరాజ్, రాము యాదవ్, సోమ శ్రీనివాస్, డివిజన్ యువజన అధ్యక్షులు రఘు యాదవ్, మైసిరెడ్డి, ఎడ్లకాడి సూర్యం, గుమ్మడి కుమార్, జి. రాజు, కొంపల్లి జగదీష్ నేత, ప్రవీణ్, భగవాన్ దాస్, దుర్గేష్, భూదేవి, ఏర్వ సరిత మహేష్ నేత, అశోక్, సునీల్, యాదగిరి. భాస్కర్ నేత, కార్తీక్, కిషోర్, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, జనార్ధన్, అరుణ్, సురేష్, మల్లేష్, రమేష్, రిషి, రినార్డ్, మహమూద్, విజయ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.





www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ఆదర్శ దంపతులను ఆశీర్వదించిన మాల మహానాడు నాయకులు

**దేవరకొండ, జూన్ 11(వార్త వేదిక సూర్య):** బుధవారం నల్లగొండ పట్టణంలో ఏచూరి గార్డెన్లో జరిగిన యేకుల ప్రజ్ఞసాధన- రవళి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న మలమహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యే కుల సురేష్ దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు బోయిని చంద్రమౌళి మాల ఉపాధ్యక్షులు చలి చీమల పర్వతాలు మాలమహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినాకర్ మాల డిండి మండలం అధ్యక్షులు నారమల్ల మల్లేష్ బయ్య శ్రీను చేపూరి మురళి పాల్గొని ఇటీవల దేవరకొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌతమ బుద్ధుని ఆశయాల సాధకుడు జ్యోతిరావు పూలే అనుచరుడు బహుజన మేధావి అంబేద్కర్ రిస్ట్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు- ఇన్యాసమ్మ ఆదర్శ దంపతుల కుమారుడు డాక్టర్ (మెడికల్ ఆఫీసర్) ప్రజ్ఞాసాధన - రవళి (పంచాయతీరాజ్ ఏఈ) వివాహం దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో బౌద్దిస్ట్ ప్రముఖ అంబేద్కర్ వాది బహుజన మేధావి రేంజర్ల రాజేష్చే బౌద్దిస్ట్ మ్యారేజి(08/06/2025) ఆదివారం నిర్వహించడం జరిగింది. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఏచూరి గార్డెన్ లో ఆ ఆదర్శ దంపతుల రిసెప్షన్ వేడుకల్లో దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు నాయకులు పాల్గొని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మేధావులు బహుజన సంఘ నాయకులు , తదితరులు పాల్గొన్నారు



**దేవరకొండ, జూన్ 11(వార్త వేదిక సూర్య):** కేసీఆర్ గారికి సంఘీభావంగా కేటీఆర్ గారి ఆధ్వర్యంలో బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నల్గొండ జిల్లా మాజీ శాసనసభ్యులు,వేలాది మంది నేతలు, కార్యకర్తలు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త రొంపి సాయి మరణం పార్టీకి తీరని లోటు

**- సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి**

**దేవరకొండ, జూన్ 11(వార్త వేదిక సూర్య):** బుధవారం నాడు పీఏ పల్లి మండలం మేడారం గ్రామపంచాయతీకి చెందినటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రొంపె సాయి కొన్ని అనివార్య కారణాలతోటి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్నటువంటి మన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి పేద ప్రజల ఆరోగ్య సంరక్షకులు సూర్య హాస్పిటల్ అధినేత డాక్టర్ వెంకట్ రెడ్డి పాల్వాయి మృతుని స్వగృహం నందు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి నక్క సైదులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ రమేష్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అదేపు సతీష్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రొంపే అనిల్, పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం శంకర్, పేర్ల లక్ష్మయ్య, పేర్ల సురేష్, గుండెబోయిన నగేష్, యాదవ్, దున్న ముత్యాలు, మరియు గ్రామ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## నల్గొండ టూ టౌన్ ఎస్ఐకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కమిటీ

**నల్లగొండ , జూన్ 11 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ టూ టౌన్ ఎస్ఐ పుట్టినరోజు సందర్భంగా వారికి శాలువతో సత్కరించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి,వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి దీకొండ నవీన్ కుమార్, పట్టణ




అధ్యక్షులు చెన్నోజు రాజు, చండూర్ యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి కర్నాటి జితేందర్, గడగోజువెంకన్న చారి. బిసి రాజ్యాధికార సమితి జిల్లా సభ్యులు ఉప్పల శ్రీనివాస్, శ్రీపాద జైశ్రీరామ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి

**ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**కె వి పి ఎస్ జిల్లా శిక్షణ తరగతులకరపత్రాలు ఆవిష్కరణ**

**నల్లగొండ , జూన్ 11 (వార్త వేదిక సూర్య):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మతోన్మాదులు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, రాజ్యాంగ రక్షణకు అందరూ ఐక్యం కావాలని, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. బుధవారం కట్టంగూరు మండల కేంద్రంలో ఈ నెల 22,23 తేదీలలో జరుగు కేవీపీఎస్ జిల్లా శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని,ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.%ఎ%దేశంలో బీజేపీ అధికారలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. రాజ్యాంగన్ని రద్దు చేసి మణుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి రిజర్వేషన్స్ రద్దు చేయాలని చూస్తుందని అన్నారు.ప్రయివేట్ రంగం లో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం పేదలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి పథకాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని అన్నారు

కాంగ్రెస్ పార్టీ అధికారలోకి వచ్చి 18 నెలలు అవుతున్న చేవెళ్ల డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాలను రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు.ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్ల ఈరోజు అట్టడుగు బడుగు బలహీన వర్గాలు చదువులు.. ఆటలు, ఉద్యోగాల్లో రాణిస్తుంటే అది చూసి ఓర్వలేక ఒక ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణి ప్రవర్తన యావత్ దళితసమాజాన్ని అవమానపరిచే విధంగా ఉందన్నారు. గురు కులాలకు వచ్చే పిల్లలు ఏమైనా రాజభవనం నుండి వస్తున్నారా? ఏమైనా సింహాసనం నుండి వస్తున్నారా ? వారు వచ్చేది పూరి గుడిసెల నుంచే కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకొని చదువుకోవాలని

అవమానించడం తగదన్నారు. ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే సెక్రెటరీ గురుకులాలకు అవసరం లేదని వెంటనే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఆమె దళితుల పట్ల దళిత విద్యార్థి విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ఎలాంటి పనులు చేపిస్తాదో కూడా ఆమె ఉద్దేశం



అర్థం అవుతుందన్నారు.

ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని వింత ప్రవర్తన యావత్ దళిత విద్యార్థుల భవిష్యత్ కు నష్టం జరుగుతుందన్నారు. ఆమెని వెంటనే గురుకుల నుంచి తొలగించి దళిత బడుగు బలహీన వర్గలకు నాయ్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎందుకంటే ఇలాంటి అధికారుల వల్ల విద్యార్థిని విద్యార్థులు చదవలేక, అటు అవమానాలు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇలాంటి అధికారులను వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేసి గురుకులాలకు న్యాయం చేయాలని,అలుగు వర్షిణికి డ్రైవర్, ఇంట్లో వంట వాళ్ళు ఎందుకు? ఆమె పనులు ఆమె చేసుకుంటే చాలా బాగుంటదన్నారు. తను ఒక ఆఫీసర్ గా ఉండి కూడా అన్ని అనుభవిస్తూ రాజభాగాలు అనుభవిస్తూ దళితుల పట్ల వివక్ష పూరితంగా మాట్లాడటం సబబు కాదన్నారు. ఇలాంటి అధికారి గురుకులాలకు సెక్రటరీగా ఉండరాదని, ఆమెను వెంటనే సస్పెండ్ చేసి ప్రభుత్వం తెలంగాణ గురుకులాలు కాపాడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉద్యమాల్ని ఉధృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ..

జిల్లాలో దళితులపై దాడులు దౌర్జన్యం జరుగుతున్న పోలీసులు ఎందుకు స్పందించడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిరుగార్చేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిపార్సులను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. జిల్లాలో పౌర హక్కుల దినం ఎందుకు జరపడం లేదని అన్నారు. కట్టంగూరు కేంద్రములో అంబేద్కర్ విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రం రోడ్ వెడల్పులో తొలగించిన అధికారులు, విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని అన్నారు. విగ్రహం ఏర్పాటు లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టులని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, కెవిపిఎస్ జిల్లా ఆఫీసు బేరర్స్ గాదె నరసింహ, ఒంటెపాక కృష్ణ, బొల్లు రవీందర్, దండు రవి, వంగూరి వెంకన్న, ఉదోటి నరహరి, పెరిక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

**9% రిజర్వేషన్ల ఉపయోగించుకొని విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగలు రాణించాలి**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ**

**దేవరకొండ, జూన్ 11 (వార్త వేదిక సూర్య):** తరతరాలుగా వివక్షతకు గురైన మాదిగలు ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలను ఎస్సీ వర్గీకరణ ద్వారా పొందుతున్నారని, ఇకపై సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగడానికి ముందకు నడవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ, ఎం ఎ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ అన్నారు. కొండ మల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఎదుల్ల ఎల్లయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.మాదిగల పక్షాన దండోరా ఉద్యమాన్ని ప్రారంభించి ముప్పై ఏళ్లుగా రాజీలేని పోరాటాన్ని నడిపించి నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయించిన ఘనత మంద కృష్ణ మాదిగ కే దక్కుతుందని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో 9% రిజర్వేషన్లు మాదిగలకు దక్కాయని అన్నారు.కావున మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు 9% రిజర్వేషన్లు అందిపుచ్చుకొని విద్యా, ఉద్యోగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి సమాజంలోని అన్ని కులాల వారు తమ మద్దతును తెలిపి అండగా



ఉన్నారని ఉన్నారు. కావున ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి శ్రేయోభిలషులుగా ఉన్న వారి పట్ల కృతజ్ఞతగా ఉంటామని అన్నారు .అందులో భాగంగా జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు పెట్టి అన్ని కులాల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కారం చేస్తామని అన్నారు.జూలై 7 న అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరణ చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు, మల్లేపల్లి మండల ఇంచార్జీ పోలేని యాదన్న మాదిగ

ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొమిరె స్వామి మాదిగ ఎం ఎస్ ఎఫ్ నియోజకవర్గ ఇంచార్జీ నల్లా శ్రీకాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు పంది శ్రీనివాస్ మాదిగ గడ్డం



శ్రీరాములు మాదిగ ఏం ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు బన్నీ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వెంకటరమణ మాదిగ ఎమ్మార్పీఎస్ చింతకుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు వస్కుల శ్రీను మాదిగ , పంది వెంకులు, పంది సాయిలు, కిరణ్ కుమార్, అండుగుల శ్రీను, నల్ల ఆదాము, ఎదుళ్ల శ్రీను, ఎదుళ్ల బుచ్చయ్య, అంజయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

ముందుగా అంబేద్కర్ విగ్రహంకు పూలమాల లేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు

# గిరిజన సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులను ఆపాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్**

**దేవరకొండ, జూన్ 11(వార్త వేదిక సూర్య):** చందంపేట మండలం సర్కిల్ తండా గ్రామంలో నాగార్జునసాగర్ ముంపు గురైన భూ నిర్వాసితుల సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యాములో 1964 సంవత్సరం వందల గ్రామాలు ముంపు గురై సర్వం కోల్పోయి సర్కిల్ తండా గ్రామం ఏర్పాటు చేసుకొని ఫారెస్ట్ భూమిని చెట్లు గుట్టలు సదును చేసుకొని జీవనాధారం కొరకు పంటలు పండించుకుంటున్న ప్రజలు ప్రజా సంఘాల పోరాట ఫలితంగా గత ప్రభుత్వాలు 2006 అడవి హక్కుల చట్టం ప్రకారం అక్కుపత్రాలు ఇవ్వడం జరిగింది ప్రతి సంవత్సరం వ్యవసాయ సీజన్ సాగు చేసుకుంటున్న సందర్భంలో ఫారెస్ట్ అధికారులు యంత్రాలతో వ్యవసాయం



చేయవద్దని చిన్నచిన్న రాళ్ల రప్పలు ట్రాక్టర్ ద్వారా తొలగించవద్దని ఫారెస్ట్ అధికారులు వేధిస్తున్నారని వారు అన్నారు ఒకపక్క ప్రభుత్వం గిరిజనులకు సాగు నీరు కొరకు ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ద్వారా బోర్లు అమలు చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు గిరిజన అభివృద్ధికి ఆటంకం కల్పిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ఫారెస్ట్ అధికారులు వేధింపులు ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిర సౌర గిరి జలవికాస పథకం అమలు చేయాలని హక్కు పత్రాలకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని సాగు చేసుకోవటానికి యంత్రాలు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ముంపు గురైన నిర్వాసితులు కేతవత్ పాప రవి రామోజీ నాయక్ మోతిలాల్ మంగ ఎం తూలియా శీను తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో 68 లక్షల 70 వేల 800 మొక్కలు నాటాలి

**స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్**

**నల్లగొండ, జూన్ 11 (వార్తా వేదిక సూర్య):** వనమహోత్సవం కింద ఈ సంవత్సరం నల్గొండ జిల్లాలో 68 లక్షల 70 వేల 800 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు. ఇందుకుగాను ఆయా శాఖలు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. వనమహోత్సవం కింద ఈ సంవత్సరం జిల్లాలో నాటే మొక్కల ఏర్పాట్లపై బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో నాటనున్న 68 లక్షల 70 వేల 800 మొక్కలలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 39 లక్షల 51,700 లు,వ్యవసాయ శాఖ ద్వారా 7 లక్షల 66 వేలు, ఉద్యాన శాఖ ద్వారా 6 లక్షల 38,000 , మున్సిపాలిటీల ద్వారా 8 లక్షల 20 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆయన తెలిపారు.మొక్కలు నాటే కార్యక్రమం సందర్భంగా జిల్లా అధికారులు వారి లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ వనమహోత్సవం కింద ఆయా శాఖలు వారికి నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించడమే కాకుండా, జియో ట్యాగింగ్ చేయాలని, నర్సరీలను మ్యాచింగ్, బ్యాచింగ్ చేయాలని ,అంతేకాక ప్రముఖులు మొక్కలు నాటేందుకు ఒక విఐపి స్థలాన్ని గుర్తించాలని చెప్పారు. మొక్కలు నాటే విషయంలో సాంకేతిక సలహాలు, సూచనలను అటవీ శాఖ ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ సంవత్సరం వనమహోత్సవం కింద "ప్రతి ఒక్కరూ వారి అమ్మగారి పేరు పై ఒక మొక్క నాటుదాం" అనే అంశాన్ని తీసు



కోవడం జరుగుతుందని, పాఠశాల విద్యార్థులపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి వారి ద్వారా మొక్కలు నాటించడం జరుగుతుందని, అందువల్ల జిల్లా విద్యాశాఖ ప్రతి పాఠశాలలో మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించాలన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖలు వారు నాటిన మొక్కలకు సంబంధించి తప్పని సరిగా డాక్యుమెంటేషన్ ను తయారు చేయాలని ,జల సంరక్షణ అభియాన్ కింద వివిధ రకాల పనులు చేపట్టడం జరిగిందని ,ఆ పనులు చేసిన చోట మొక్కలు నాటేందుకు అవకాశం ఉన్నందున ఆ స్థలాల్లో మొక్కలు నాటాలని, అన్ని మొక్కలతో పాటు, ఇంటి పెరట్లో నాటే మొక్కలు, ఈత మొక్కలు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జడ్పీ ఇన్చార్జి సీఈఓ శ్రీనివాసరావు ,వ్యవసాయ అధికారి శ్రవణ్, ఎక్సైజ్ అధికారి సంతోష్ , డీఈవో బిక్షపతి మాట్లాడారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No:TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**